# యెహోవా స్వస్థపరచువాడు

## మనం మార్గాన్ని పోగొట్టుకున్నాము

"మనమందరము గొర్రెలవలె త్రోవ తప్పిపోతిమి, మనలో ప్రతివాడును తన కిష్టమైన త్రోవను లొలిగెను" (యెషయా 53:6)

"ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును" (సామెతలు 14:12) "మేలైనది చేయనెరగియు అలాగు చేయని వానికి పాపము కలుగును" (యాకోబు 4:17).

"మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి" (యెషయా 64:6) మనమును మంచి ప్రయత్నములు చేసినప్పటికీ పరిశుద్ధుడైన దేవుని నుండి మనలను వేఱుచేయు అపరాధములను మనము పోగొట్టుకొనజాలము.

"అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహియను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23)

"ఏలయనగా పాపము వల్ల వచ్చు జీతము మరణము" (రోమా 6:23)

"మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను, ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27)

## దేవుడు ద్వారము తెరిచెను

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించును. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16)

"దేవుడొక్కడే దేవునికి నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసును నరుడు" (1 తిమోతి 2:5)

"ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అవినీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయంలో చంపబడియు, ఆత్మ విషయములో బ్రతికింపబడి, పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను" (1 పేతురు 3:18).

## ద్వారము తెరువబడెను, నిర్ణయము మీదే.

## నీవు ఎరుగవలసినది

1. పరిశుద్ధుడైన దేవుని నుండి నీ పాపము నిన్ను ఎడబాటు చేస్తుందని గుర్తెరగవలయును.
2. దేవుడు నిన్ను ప్రేమించుచున్నాడని, నీ కొరకు యేసుక్రీస్తు మరణించి సమాధి నుండి తిరిగిలేచెనని గ్రహించవలయును.
3. విశ్వాసము ద్వారా యేసుక్రీస్తును అంగీకరించుము.

## నీవు దేవునికి ఈ రీతిగా ప్రార్థించుము

"నా కొఱకు మరణించు నిమిత్తమై నీ కుమారుని పంపినందుకు వందనాలు దేవా. ఆయన లేకుండా నీ నుండి నా పాపములను బట్టి నిరంతరము ఎడబాటు కలుగచేయునని నేనెరుగుదును. నా రక్షకునిగా యేసుక్రీస్తును నా హృదయములోనికి (జీవితము) ఆహ్వానించుచున్నాను" ఆమెన్ !

## క్రైస్తవునిగా నేను ఎలా ఎదగాలి

- దేవుని గూర్చి ఆయన మార్గము గూర్చి మరెక్కువగా తెలుసుకొనుటకు బైబిలును చదువుము.
- ఆత్మీయముగా ఎదుగుటకు మరియు దేవుని ఆరాధించుటకు బైబిలును విశ్వసించే చర్చికి వెళ్ళుము.
- బైబిలు ఏది పాపమని తెలియజేయుచున్నదో దాని నుండి మళ్ళుకొనుము.
- తరచుగా నీ ఆనందములలో సమస్యలలో దేవునికి ప్రార్థించుము. నీ పాపములను ఒప్పుకొనుము.
- నీ రక్షకుని గూర్చి ఇతరులకు చెప్పుము.

## *Follow Jesus Team*

## యేసుని అనుసరించు బృందం


మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన చిరునామా

**యం. జోసఫ్ ప్రసాద్**

**"ఫాలో జీసస్ టీమ్"**

ఇసుకపల్లి, 17వ వార్డు, రేపల్లె - 522 265.

గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్


# యెహోవా రోఫే

# *Jehova Rafa*

# యెహోవా స్వస్థపరచువాడు


***By***

***Acijam Ochoa***